# కర్నూలు | నంద్యాల వార్త

17 ఆగస్టు, 2024 | శనివారం | పేజీలు 4


# వైద్య విద్యార్థుల భద్రతకు కేంద్రం చర్యలు

**- వైద్య విద్యార్థి అత్యాచార ఘటన బాధకరం**

**కర్నూలు విద్య, ఆగస్టు 16, ప్రభాతవార్తః** భారతదేశంలోని వైద్య కళాశాలల్లో, ఆసుపత్రి ప్రాంగణాల్లో బోధన సిబ్బంది, వైద్య విద్యార్థులు రెసిడెంట్ వైద్యులతో పాటు వైద్యసిబ్బందికి తగిన భద్రత చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం అదేశాలు జారీచేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. శుక్రవారం నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్ బిజెపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో నగరూరు మాట్లాడుతూ కోల్‌కతాలోని వైద్య విద్యార్థి అత్యాచార ఘటన నేపథ్యంలో వైద్య విద్య నియంత్రణ సంస్థను జాతీయ వైద్య కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం చేసిందన్నారు. ఓపిడి వార్డులు, క్యాజువాలిటి, వసతి గృహాలు, ప్రాంగణాల్లో ఇతర బహిరంగ ప్రదేశాలు, నివాస సముదాయాల్లో సిబ్బందికి తగిన భద్రత కల్పించే వాతావరణాన్ని కల్పించాలని చీకటి పూట కారిడార్లలో సిబ్బంది స్వేచ్ఛగా రాకపోకలు సాగించే విధంగా లైట్లు ఏర్పాటు చేయాలని, సున్నిత ప్రాంతాల్లో సిసి టివిలు ఏర్పాటు చేసి భ ద్రతా చర్యలు పర్యవేక్షించాలని, వైద్య విద్యార్థులకు వ్యతిరేకంగా ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని వైద్య విద్యార్థుల నియంత్రణ సంస్థ జాతీయ వైద్య కమిషన్‌ను కేంద్రం అప్రమత్తం చేసిందని చెప్పారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, శివయ్యశెట్టి, సిరివాటి గోపాల్, శివ పాల్గొన్నారు.



# ప్యాపిలిలో రెచ్చిపోతున్న.. చోరశిఖామణులు..!

- : పోలీసులకు సవాలుగా మారిన దొంగలు
- : బస్సులలో జోరుగా సాగుతున్న గోలుసుల దొంగతనాలు
- : అమాయకుల్లా ప్రయాణికుల్లా బస్సులు ఎక్కుతున్న చోర మహిళలు
- : బస్టాండులో కనిపించని నిఘా కెమెరాలు



**ప్యాపిలి ఆగస్టు16ప్రభాతవార్త:** ఆరవై ఆరు కళలలో చోరకళ ఒకటని పురాణాలలో సెలవిచ్చారు. ఒకరి సోమ్మును మరోకరు దోచుకోవడం కూడ పూర్వీకులు కళగా భావించారు. అదే విధంగా దొంగతనాలు చేస్తే నరకంలోరౌరాద్రి శిక్షలు పడుతా యని కూడ చెపుతారు. అయితే శిక్షలు గురించి ఆలోచించకుండ చోరకళలో నైపుణ్యం కోసం నేటి మానవులు ప్రయత్నిస్తున్నారు. ఎందెందు వెతికినా అందెందు కలదు అన్న విధంగా దోంగలు అక్కడ ఇక్కడ అన్న తేడా లేకుండ తమ చేతివాటాలను ప్రదర్శిస్తున్నారు. దోరికితే దొంగ లేకపోతే దోరలా వ్యవహరిస్తూ చెలమణి అవుతు న్నారు. ఇటివల కాలంలో కష్టపడి సంపాదించిన ఆస్తులు, నగదు, బంగారును కాపాడుకోవడం కష్టంగా మారిందని చెప్పవచ్చు. ఆస్తులను దర్జాగా వైట్ కాలర్ నేరస్తులు నకిలీ డాక్యుమెంట్లతో కబ్జాలు చేస్తుంటే, ఆన్‌లైన మోసాలతో ఆర్థికంగా దోపిడి చేస్తున్నారు. అదే తరహాలో ప్రస్తుతం బస్సులలో ఎక్కి మహిళల మెడలలో ఉన్న బంగారు చైన్ల దోంగతనాలను జోరుగా సాగిస్తున్నారు. ప్యాపిలిలో పెరిగిన బంగారు గోలుసుల దోంగతనాలపై మహిళలు హడలిపోతు న్నారు. బస్టాండులో సిసి కెమెరాలు లేక పోవడం వల్ల చోరులను గుర్తించడం కష్టసాధ్యంగా మారింది. ప్యాపిలిలో జోరుగా సాగుతున్న దోంగతనాలపై ప్రభాతవార్త కథనం. ఇటివల బస్టాండు ప్రాంతంలో ఎటువంటి అనుమానం రాకుండ అమాయకుల మాదిరిగా బస్సులో ఎక్కి డబ్బులు, బంగారు గోలుసులను దోచుకోని వెళ్ళుతున్నారని ప్రయాణికులు చెపుతున్నారు. గత పది రోజుల క్రితం ప్యాపిలికి చెందిన కొంగనపల్లె మంజుల అనే మహిళ ధర్మవరంకు బసు స్సలో వెళ్ళుతున్న సమయంలో ఆరున్నర తులాల బంగారు, 1500 రూపాయల నగదును దోంగిలించినట్లు పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. అదే విధంగా ప్యాపిలికి చెందిన మానస అనే మహిళ పుట్టినిట్టి నుండి అత్తారిలైన డోన్‌కు వెళ్ళుతుండగా బస్సులో నాలుగు తులాల బంగారు చోరీకి గురైనట్లు డోన్ పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేశారు. ప్రయాణికులుగా కొంతమంది మహిళలు బస్సులలో ఎక్కి చాకచక్యంగా దోంగతనాలను దర్జాగా సాగిస్తున్నారు. కర్నూలు, డోన్, ప్యాపిలి, గుత్తి, అనంతపురంకు వెళ్లుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని చోరీలు చేస్తున్నారు. బస్సు రద్దీగా ఉన్న సమయంలో ప్రయాణికుల్లా పక్కన నిలిచి నగదు, నగలను తస్కరిస్తున్నారు. ముఖ్యంగా పలు ప్రాంతాలలో మహిళలు బస్సులు ఎక్కి దోంగతనాలు చేసి ఏమి తెలియని వారిలా వెళ్ళిపోతున్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు గుంపులుగా ఏర్పడి బస్సులను ఎక్కి ప్రయాణిస్తునే దోంగతనాలు చేస్తున్నట్లు వినికిడి, కనీసం ప్యాపిలి ఆర్టీసి బస్టాండు నిఘా నేత్రాలు లేకపోవడం కూడ చోరీల పెరుగుదలకు కారణమని ప్రజలు భావిస్తున్నారు. ప్యాపిలిలో పెరిగిన పోతున్న చోరీలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి. ఇప్పటికైన పోలీసు ఉన్నతాధికారులు స్పందించి బస్సులలో జరుగుతున్న గోలుసు దోంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు.

# క్రీడా రంగాన్ని.. తొక్కేస్తారా..?

క్రీడాకారులకు కావలసింది ప్రోత్సాహం.. జిల్లాలో అధికారులకు ఆ విషయం తెలిసినట్లు లేదు. పది రూపాయల విలువ చేసే ఒక ప్రశంసా పత్రాన్ని మంత్రి చేతుల మీదుగా ఇప్పిస్తే మళ్లీ జెండాల పండుగ వరకు అలుపూ సోలుపూ లేకుండా ప్రాక్టీస్ చేస్తారు. అవకాశం వస్తే పతకాలు గెలుస్తారు. ఆ పది రూపాయల ప్రశంసా పత్రం ఇప్పించడంలో కూడా వివక్షనా.. నిర్లక్ష్యమా.. అణచివేతనా... కారణం ఏదైనా ఇలాంటి అధికారులు ఉన్నందుకే విశ్వ క్రీడలైన ఒలంపిక్స్‌లో మన భారతావని ఇంకా తప్పటడుగులే వేస్తోంది. ఇకనైనా అధికారులలో మార్పు రాదా..?



- స్వాతంత్ర్య వేడుకలలో క్రీడా శాఖకు స్థానం లేదా ?
- ఒక్క అవార్డు కూడా లేక క్రీడాకారులకు అసంతృప్తి
- జిల్లాలోని వందల మంది ఆటగాళ్లకు.. ప్రోత్సాహం కరువు
- జిల్లా క్రీడా శాఖ నిర్లక్ష్యమా... జిల్లా యంత్రాంగం చిన్నచూపా..?

• వివరాలు 2లో

**కర్నూలు, ప్రభాతవార్త :**

ఒలంపిక్స్ లో భారతదేశానికి ఉన్న స్థానాన్ని దృష్టిలో ఉంచుకొని దేశం యావత్తు క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తుంది. కానీ కర్నూలు జిల్లాలో మాత్రం క్రీడాకారుల పట్ల.. శిక్షణ ఇచ్చే కోచ్‌ల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. ఆ నిర్లక్ష్యం ప్రభావం భవిష్యత్ తరాలపై ఖచ్చితంగా పడుతుంది. ఇలాంటి సంఘటనలతో విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేందుకు విముఖత చూపించే ప్రమాదముంది. ఇదంతా కూడా పంద్రాగస్టు పండగలో క్రీడా శాఖకు అవార్డులు ఇవ్వకపోవడం వలన జరుగుతున్న చర్చ. అవును జిల్లా క్రీడా శాఖకు ఈ దఫా ఒక్క అవార్డు కూడా రాలేదు. అందుకు కారణం జిల్లాలో ప్రతిభ ఉన్న క్రీడాకారులు.. క్రీడాకారులను తీర్చిదిద్దే కోచ్‌లు లేకపోవడమేనా..? అంటే కానే కాదు. జిల్లాలో ప్రతిభ ఉన్న వారు చాలా మంది ఉన్నారు. కానీ వారికి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు ఇప్పించాలనే ఆసక్తి జిల్లా క్రీడా శాఖకు ఏ మూలనా లేదు. ఆ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించేందుకు జిల్లా యంత్రాంగానికి తీరికలేదు.

కర్నూలు జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి సంబంధించి క్రీడల విభాగం పనిచేస్తుంది, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో అందుకు సంబంధించి మైదానాలు, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుంది. జిలా ్ల కేంద్రంలో మరింత పటిష్టంగా క్రీడాకారులు కృషి చేస్తున్నారు. వారికి శిక్షణ ఇచ్చే పోస్టులలో కూడా మెరుగైన కోచ్‌లు ఉనా ్నరు. వారిలో ఒక్కరికి కూడా ప్రతిభ లేదు. ఇది ఎవరూ ప్రత్యక్షంగా చెప్పడం లేదు.. కానీ పరోక్షంగా చెబుతున్నారు. అది ఎలాగంటే స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, విద్యార్థులకు, క్రీడాకారులకు, సమాజ సేవకులకు అవార్డులు ఇస్తారు. అయితే ఈ దఫా అలాంటి అవార్డు అందుకునేందుకు ఒక్క క్రీడాకారుడు కానీ, ఒక్క కోచ్ గాని లేరని ఆ శాఖ ఉద్దేశం. అందుకే క్రీడాకారులకు సంబంధించి ఆగస్టు 15 అవార్డులకు క్రీడా శాఖ నుంచి ఒక్క పేరు కూడా పంపించలేదు. ఇక ఆ శాఖ పనితీరు ఎలా ఉందనే విషయం అంచనా వేయవచ్చు.

సాధారణంగా ఇలాంటి అవార్డులకు క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే కోచ్‌లతో పాటు, గ్రౌండ్ మేన్‌లకు, క్రీడా శాఖకు సంబంధించిన ఉద్యోగులకు, అంతర్జాతీయ క్రీడాకారులకు, జాతీయ క్రీడల విజేతలకు, స్పోర్ట్స్ అసోసియేషన్లకు, ప్రోత్సాహంగా ఉన్న వారికి అవార్డులు ఇస్తారు. ఈ సారి వారెవరిని పరిగణనలోకి తీసుకోలేదు. ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దే కోచ్‌ల విషయానికి వస్తే జిమ్నాస్టిక్స్ కోచ్‌గా ఉన్న పవన్‌కు మంచి పేరుంది. ఆయన వద్ద శిక్షణ తీసుకున్న క్రీడాకారులు పథకాలు కూడా సాధించారు. వాలీబాల్ కోచ్‌లు రవి మరియు రాజేష్‌లకు గుర్తింపు ఉంది. మంచి క్రీడాకారులను తీర్చిదిద్దారు. ఫెన్సింగ్ విభాగంలో కోచ్‌గా ఉన్న మహేష్‌కు క్రీడాకారులను తీర్చిదిద్దడంలో ప్రత్యేక నైపుణ్యం ఉంది. వెయిట్ లిఫ్టింగ్ విభాగం యూసఫ్ భాషాకు కోచ్‌గా ప్రత్యేక గుర్తింపు ఉంది. వీరందరూ కూడా ఆగస్టు 15 స్వతంత్ర వేడుకలలో ప్రశంస పత్రాలు పొందేందుకు అర్హులు కాదా అనే ప్రశ్న వినిపిస్తోంది. ఇక క్రీడాకారులకు సంబంధించి రన్నింగ్ లో మధుకావ్యరెడ్డి ఎన్నో పథకాలు సాధించారు. మోదరన్ పెంటాథలిన్ క్రీడలో....

## హిందూ స్మశాన వాటికను
# అన్ని విదాల అబివృద్ధి చేస్తాం

: మొక్కలు నాటి మన వాతావరణాన్ని పచ్చదనం చేసుకుందాం

-మంత్రి ఫరూక్



**నంద్యాల, ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి**

హిందూ స్మశాన వాటికను అన్ని విదాలుగా అబివృద్ధి చేయడంతో పాటు మొక్కలు నాటి మన వాతావరణంను పచ్చదనం చేసుకుందామని రాష్ట్ర ముస్లీం సంక్షేమ,న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. శక్రవారం బీవరం రహదారిలో ఉన్న హిందూ స్వశాన వాటికలో మంత్రి యన్‌యండి ఫరూక్ మొక్కలు నాటారు. ఇందులో స్వర్గధామంలో బృందావనం,రాశివనం ,నక్షత్రవనం అలా 52 రకాల జాతుల 3600 మొక్కలు నాటడము జరిగింది. ఈసందర్భంగా యన్‌యండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో ఉన్న హిందూ స్మశాన వాటికను అని ్న విదాలుగా అబివృద్ధి చేస్తామన్నారు ఇక్కడ కావల్సి న అవసరాలు ఖచ్చితంగా తీరుస్తామని తెలిపారు. అలాగే వన వాతావరనం కూడా పచ్చదనం గఉంచుకోవడానాకి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడ నాటే మొక్కలు ఒక్కొక్క రాశి ఒక్కొక్క మొక్కను నాటడం జరుగుతుందని ఏవరైతే దహణం చేస్తారో వారి రాశి ప్రకారం అ మొక్క దగ్గర వారు పూజలు నిర్వహించుకోవచ్చు అన్నారు.అలాగే పండ్ల మొక్కలులాంటివి నాటడం జరుగుతుందని దీని వల్ల స్మశాన వాటిక పచ్చదనముగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సి పల కమీషనరు నిర ంజన్‌రెడ్డి మున్సి పల్ చైర్మన్ మాబున్నీసా, డాక్టరు మదుసూదన్‌రావు,కొట్టాల శివనాగిరెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త రాజారామ్,రాజేష్,2వార్డు కొమ్ము హరి తదితరుల పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం

**బనగానపల్లె, ఆగస్టు16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానంలో ఆలయ అధికారులు మహిళలచే సామూహిక వరలక్ష్మివ్రతం నిర్వహింపజేశారు. శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయ వేదపండితులు, ఆలయ అర్చకులు అమ్మవారి ఉత్స వమూర్తికి విశేష అభిషేకం చేసి అనంతరం మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఇందులో భాగంగా ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య పూజారులు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్ల లక్ష్యాలతో.. జిల్లా అభివృద్ధి

- : లక్ష్యాలను సాధించే దిశగా పటిష్ఠమైన చర్యలు
- : జిల్లాలో పండించే ఉత్పత్తులకు మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి


- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



**కర్నూలు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఐదేళ్ల లక్ష్యాలతో జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకుని, లక్ష్యాల సాధనకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఐదేళ్ల విజన్ ప్లాన్ రూపకల్పనపై జిల్లా అధికారులతో నిర్వహించిన వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.. రెండు రోజుల పాటు ఈ వర్క్ షాప్ జరుగనుంది. 45 శాఖల అధికారులు ఈ వర్క్ షాప్ లో పాల్గొననున్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు.. పేదరిక నిర్మూలన, జీవన ప్రమాణాలు పెంపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఆర్థికాభివృద్ధి రూ.47514 కోట్ల నుండి రూ.95,567 కోట్ల మేరకు పెరిగే విధంగా అభివృద్ధి వ్యూహాలను రచించాలన్నారు.. అలాగే తలసరి ఆదాయం రూ. 1,74,932 నుండి రూ. 3,51,852 లకు పెంచే విధంగా కీలకమైన శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతం అయినందున జిల్లాలో రైతులు పండించే పంటలను మార్కెటింగ్ చేసే అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హైదరాబాద్ నగరం మనకు దగ్గరగా ఉన్నందున మన జిల్లాలో పండించే ఉత్పత్తులను రైతులు నేరుగా అక్కడికే తీసుకెళ్లి అమ్ముకునే విధంగా టైఅప్ చేసే అంశంపై అలోచన చేయాలన్నారు. అలాగే బహుళ ప్రయోజన కేంద్రాలు నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి కేంద్రాలను అప్పగించాలని కలెక్టర్ సహకార,మార్కెటింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి పాడి పరిశ్రమ అభివృద్ధి,పాల ఉత్పత్తుల తయారీ, పొట్టేళ్ల పెంపకం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు..మత్స్యశాఖకు సంబంధించి ఎన్‌ఆర్‌ఈజిఎస్ ద్వారా తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతంలో సీడ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఫిష్ కల్చర్ పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 20వ తేది నాటికి జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు..జీరో పావర్టీ, సోషల్, ఫిజికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, డెమోగ్రాఫిక్ మేనేజ్మెంట్, ఈజ్ ఆఫ్ లివింగ్ అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలను రూపొందించాలని జేసీ సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపీఐఐసీ జెడ్ఎం సోమశేఖర్ రెడ్డి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, డిసిఓ రామాంజనేయులు, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, మార్కెటింగ్ అధికారి నారాయణమూర్తి, ఏపీఎంఐపి పిడి ఉమాదేవి, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్యామల, ఎల్డిఎం రామచంద్రరావు, కేడీసీసీ బ్యాంకు సీఈఓ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన ప్రమాణాలు పెంపొందించే ప్రణాళికలు సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల,ఆగష్టు 16,ప్రభాతవార్త:** జిల్లాలో ఉండే స్తానిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ప్రతి కుటుంబానికి కనీసం రూ.25 వేలు ఆదాయం వచ్చేలా ఐదు సంవత్స రాల కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సెంటనరీ హాలులో వికషిత్ ఆంధ్రప్రదేశ్ 2047ప్రణాళిక రూపకల్పనలో భాగంగా ఐదు సంవంత్స రాల కార్యచరణ ప్రణాళికపై జిల్లా అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లా, మండలల కేంద్రాలలో స్తానికంగా లభ్యమయ్యే దేశీయ ఉత్పత్తులు, వనరులను వినియోగించుకుంటూ ప్రతి ఏడాది 15 శాతం గ్రోత్ రేట్ పెరిగేలా కార్యచరణ రూపొందించి ఈ నెల 23వ తేదీలోగా సంక్షిప్తత నివేదికలను ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి సూయికల్లో జిల్లా దిగువ నుండి 5వ స్థానంలో ఉందని ఎగువ స్థానంలో ఉన్న ఐదు జిల్లాలను పోల్చుకుంటూ ఏ విధంగా అమలు చేస్తే ఆదాయం వస్తుందో అన్వేషించి నివేదికలు తయారు చేయాలని సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ మనం ఏ ప్లేస్‌లో ఉన్నామో సరి చూసుకొని ఏవిధమైన డాక్యుమెంట్ సమర్పిస్తే గ్రోత్ రేట్ పెరగగలదో ఆమేరకు విస్తృత ఆలోచనలతో నివేదికలు తయారు చేయాలన్నారు. పేదరిక నిర్మూన దిశగానే ఐదు సంవత్స రాల విజన్ డాక్యుమెంట్‌ను నివేదికలు ఇవ్వాఇ్వందిగా ప్రభుత్వం ఆదేశించిందని ఈ మేరకు అన్ని శాఖలు అమలు చేస్తున్న అంశాలలలో కొత్త ఆవిష్కరణలు రూపొంధించి ప్రజల ఆర్థిక పరిసిథతులు మెరుగుపడేలా ప్రణాళికలు రూపొంధించాలన్నారు. స్తానికంగా లభ్యమయ్యేవనరులతో ప్రభుతత్వఆనికి ఆదాయం వచ్చేలా యూనిట్లు నెలకొల్పనకు కృషి చేయాలన్నారు. హార్టికల్చర్ హాబ్, టూరిజం హాబ్, ఇండిస్ట్రియల్ హాబ్, 70 వేల హెక్టార్లలో మోనోక్రాప్ అభివృద్ధి చేస్తామనే సంకల్పాలను బలపరుస్తూ మొక్కుబడి రీతిలో కాకుండా అంకితభావంతో పనులు చేయాలన్నారు. జిలా 158 మందికి మైనింగ్ లీజులకు ఇస్తే పనులు చేయకపోవడానికి గ కారణాలు ఏమిటని మైనింగ్ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో రకరకాల గ్రానైట్ ఉందని ప్రమోట్ చేయడంలో ఎందుకు వెనుకబడి ఉన్నామన్నారు. మైనింగ్ శాఖ ద్వారా 315 కోట్లు వచ్చే ఆదాయాన్ని 500 కోట్ల వరకు తీసుకెళ్ళాలని కలెక్టర్ సూచించారు. మాతృశిశు మరణాలు తగ్గించడం రక్తహీనతను అధజక మించడం, దీర్ఘకాలలిక రోగాలు తగ్గించే విధంగా దూక దృష్టితో ప్రణాళిక సిద్దం చేయాలని, వైద్య అధికారులనుఎ ఆదేశించారు. ఆర్వోప్లాంట్లను తగ్గించి శుద్ద జలం అన్ని గ్రామా లకు సరఫరా చేసేలా ప్రణాళిక రూపొంధించాలని ఆర్ధ భ్ల్యూఎస్ ఎస్.ఇ.ని ఆదేశించారు. అటవీ సంపదను పరిరక్షించుకోనేలా ఏకో టూరిజంను అభివృద్ది చేసేలా నివేదికలు ఇవ్వాలన్నారు. సంక్షేమ హాస్టళ్ళను మోరుగుపరుచుడంతో పాటు చేతి వృత్తుల పరిముట్లకు ప్రాధాన్యత ఇస్తూ వారి జీవన ప్రమాణాలు పెరిగేలా నివేదిక చేయాలని, సాగునీటి కాలువల కింద కవరేజ్ కానీ ప్రాంతాలను గుర్తించి ఏ విధంగా అభివృద్ది చేచగలమో ఆ మేరకు నివేదికలు తయారు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సినిఓ వేణుగోపాల్, మైనింగ్ శాఖ ఏడి రామచంద్ర, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యాం స్టాప్ లాగ్ గేట్ బిగింపు పనుల్లో సాంకేతిక లోపం..

- అటు ఇటుగా రెండు అంగుళాలు తగ్గిస్తున్న కార్మికులు
- వరద ఉధృతికి స్టాప్ లాగ్ గేట్ బిగింపు ప్రక్రియ









**హాలహర్వి, ఆగస్టు16, ప్రభాతవార్త;** తుంగభద్ర డ్యాం 19వ గేటు ఇటీవల కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. గత వారం రోజుల నుంచి గేట్ మరమ్మతు పనుల కోసం ఇంజనీర్ కన్నయ్యనాయుడు ఆధ్వర్యంలో ఇంజనీర్లు గేట్ మరమ్మతు పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే శుక్రవారం స్టాప్ లాగ్ గేట్ బిగింపులో సాంకేతిక లోపం ఏర్పడిందని డ్యాం అధికారులు తెలిపారు. స్టాప్ లాగ్ గేట్ పొడవు, వెడల్పు రెండు అడుగులు ఎక్కువ కావడంతో గేట్ బిగింపుకు ఇబ్బంది ఏర్పడిందని ఇంజనీర్లు తెలిపారు. స్టాప్ లాగ్ గేట్ పొడవు, వెడల్పు అటు, ఇటు అంగుళం తగ్గించి స్టాప్ లాగ్ గేట్ బిగింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరద ఉధృతిలో స్టాప్ లాగ్ గేట్ బిగింపు ప్రక్రియ ప్రారంభమయ్యిందని డ్యాం అధికారులు తెలిపారు. స్టాప్ లాగ్ 60 అడుగుల ఎత్తు, 4 అడుగులు వెడల్పు ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం డ్యాంలో ఇన్ ఫ్లో 33.419 క్యూసెక్కుల నీరు వస్తుందని, అలాగే ఔట్ ఫ్లో 86.310 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం డ్యాంలో 72.607 టీఎంసీల నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు.

# నేడు నందికొట్కూరుకు యం.పి. డా.బైరెడ్డి శబరి రాక



**నందికొట్కూరు, ఆగష్టు 16,ప్రభాతవార్త:** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం నందికొట్కూరుకు వస్తున్నట్లుగా పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు జూపాడు బంగ్లా మండలం తర్తూరులో శ్రీరంగనాథస్వామి దేవాలయానికి చేరుకొని అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 10 గంటలకు పట్టణంలోని తమ ఇంటి వద్ద పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని నాయకులు తెలిపారు.

# నేడు వైద్యసేవల నిలిపివేత..!

**- కోల్‌కత్తాలో జరిగిన వైద్యురాలి అత్యాచారం, హత్య కేసులో న్యాయం కోసం డిమాండ్**
**- వైద్య సిబ్బంది కేంద్ర రక్షణ చట్టం చేయాలి**
**- ఏపీ వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠినతరం చేయాలి**

**ఆదోనిలీగల్, ఆగస్టు16, ప్రభాతవార్త;** కోల్‌కత్తాలో ఆర్‌జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆస్పత్రిలో ఆగస్టు 9వ తేదీన రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి పాశవికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం డిమాండ్ చేస్తూ శనివారం రోజున 24 గంటలపాటు వైద్యసేవలను నిలిపివేస్తున్నట్లు ఐఎంఏ ఆదోనిశాఖ అధ్యక్షులు డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆర్‌జీకర్‌వైద్య కళాశాలలో ఆస్పత్రి విద్యార్థులు, వైద్యులపై ఆగస్టు 14వ తేదీన రాత్రి రౌడీ మూకల దాడులను ఖండిస్తున్నామన్నారు. జాతీయ ఐఎంఏ, ఏపీ రాష్ట్ర ఐఎంఏ శాఖలు ఈనెల 17వ తేదీన 24 గంటలపాటు వైద్యసేవలు నిలిపివేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆదోని ఐఎంఏ కూడా శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు నగరంలోని



అన్ని ప్రయివేట్ ఆస్పత్రుల్లో అత్యవసర సేవలు మినహాయింపు ఉంటుందన్నారు. ఓపీడీ సేవలు, అత్యవసరం కాని శస్త్ర చికిత్సలు పూర్తిస్థాయిలో నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి సీబీఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తి చేసి, నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పేడేలా చూడాలన్నారు. ఆస్పత్రుల్లో డ్యూటీలో ఉన్న వైద్యులకు, వైద్య సిబ ఒదికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్ర స్థాయిలో తీసుకురావాలని, ఏపీలో ఉన్న వైద్యసిబ్బందికి రక్షణ చట్టాన్ని సవరించి కఠినతరం చేయాలన్నారు. ఈ నిరసన తర్వాత ప్రభుత్వాలు తీసుకునే చర్యలను బట్టి తదుపరి కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని, తమ డిమాండ్లు సాధించేవరకు ఈ ఉద్యమ్నాన ఆపేదిలేదని, అవసరమైతే మరింత తీవ్రతరం చేస్తామన్నారు. వృత్తి నిర్వహణలో రక్షణ కల్పించాలని అడుగుతున్న తమ న్యాయమైన డిమాండ్లకు ప్రజలు, ప్రజా సంఘాలు అన్నీ రాజకీయ పక్షాలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ఆదోనిశాఖ కార్యదర్శి డాక్టర్ మధుసూదన్, కోశాధికారి డాక్టర్ ఆదిత్య, డాక్టర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి మాతృశక్తి ఆధ్వర్యంలో ఘనంగా

**కర్నూలు విద్య, ఆగస్టు 16, ప్రభాతవార్త:** పవిత్ర శ్రావణమాసం సందర్భంగా హిందూ స్త్రీలకు, ముత్తైదువులకు పండుగల మాసం..శ్రావణమాసం రెండవ శుక్రవారం అననగానే ముత్తైదువులందరు దేశభక్తిశ్రద్దలతో, ధన ధాన్యాలతో...పసుపు కుంకుమలతో చిరకాలం వర్ధిల్లేలా చూడాలని ఆ శ్రీ మహాలక్ష్మిని భక్తి శ్రద్దలతో పూజిస్తారని వ్రతం నిర్వాహకులైన విశ్వహిందూ పరిషత్ జిల్లా మాతృశక్తి కో కన్వీనర్ మాళిగి పావని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా మాతృశక్తి విభాగం ఆధ్వర్యంలో శ్రీ ఆభయాంజనేయ స్వామి ప్రఖండలోని శ్రీసద్గురు త్యాగరాజ సీతారామాలయం, హరిశ్చంద్ర శరీర్ నగర్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ముందుగా శ్రీమహాలక్ష్మికి షాడోశోపచార పూజలు నిర్వహించి, హాజరయిన స్త్రీలందరి చేత 108 సార్లు ఆ శ్రీ మహాలక్ష్మి అష్టోత్తర శతనామ కుంకుమార్చన, 108 తామర పుష్పాలతో అర్చనతో మహాలక్ష్మిని వైభవంగా పూజించి అనంతరం వరలక్ష్మి దేవి కథా శ్రవణం చేసి, 16 రకాల నైవేద్యాలను సమర్పణ చేసి వచ్చిన భక్తులందరికి తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మహాలక్ష్మి, పరమేశ్వరి, పుష్పా, జయమ్మ, వనజ, మమత, పావని, పూజిత, కవిత, అశ్విని, రాధ, లావణ్య, హేమలత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా రంగాన్ని.. తొక్కేస్తారా..?

**(మొదటి పేజీ తరువాయి ) :**

జాతీయ క్రీడా విజేతగా వెంకటేష్ ఉన్నారు. హ్యాండ్ బాల్ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వెంకటేష్‌కు ఎన్నో అవార్డులు ఉన్నాయి. రోయింగ్ విభాగంలో తేజేశ్వర్ రెడ్డి పథకాలు సాధించారు. సెపక్‌తక్రా గేమ్‌లో ఇంటర్నేషనల్ గేమ్స్‌లో ఆడిన అశోక్, శివలతోపాటు, హ్యాండ్ బాల్ నేషనల్ క్రీడాకారులు కూడా చాలామంది ఉన్నారు. వీరందరూ కూడా ఆగస్టు 15 అవార్డులకు అర్హులు కారా అని అనే ప్రశ్న బహిరంగంగా వినిపిస్తుంది... వారికి సమాధానం చెప్పేవారు ఎవరు...

**వివరణ :** క్రీడా శాఖకు అవార్డులు లేకపోవడంపై కలెక్టరేట్ ఏఓ రాజేశ్వరిని ప్రభాతవార్త వివరణ కోరగా... క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అయితే తాజా అవార్డుల విషయంలో తమ ప్రమేయం ఏమీ లేదన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు క్రీడా శాఖకు కూడా మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారి వివరాలను ఇచ్చిన విభాగాల నుంచి అర్హులను ఎంపిక చేశామన్నారు. కాగా క్రీడా శాఖ నుంచి ఎలాంటి ప్రపోజల్స్ రాలేదని ఆమె వివరించారు. అందుకు గల కారణాలు తెలియదన్నారు.

## వైభవంగా అమ్మవారి నూతన విగ్రహం ప్రతిష్టాపన



**పత్తికొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త**

పట్టణంలోని మద్దిగిరి వీధిలో మారెమ్మ అవ్వ నూతన విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది. విగ్రహ దాత ప్రకాష్‌శెట్టి, మరమత్తులు, లైట్స్ దాత నాగరాజు, ఆ కాలనీలో కుల, మతాలకు అతీతంగా వార్డుమెంబర్ బాలభాష విగ్రహ ప్రతిష్టకు పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ నిర్వాహకులు రామకృష్ణ, రామలింగడు కాలనీ ప్రజలు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభాతవార్తకు స్పందన

**: కలుచట్ల గ్రామ సమీపంలో సారాయి బట్టీల ధ్వంసం**
**: 400 లీటర్ల బెల్లంఊట ధ్వంసం..పరారైన వ్యక్తి**

**ప్యాపిలి ఆగస్టు 16ప్రభాతవార్త:** ప్యాపిలిలో నాటుసారాను నివారించండి సారూ..జోరుగా తయారు..విక్రయాలు..నిద్రమత్తులు సెబి అధికారులు, అడ్డు అదుపు లేకుండ తరలివస్తున్న కర్నాటక మద్యం సీసాలు..మొక్కుబడి చర్యలకు అధికారులు పరిమితం..కొత్త పాలకులైన సారాను నిర్మూలిస్తారా..ఆదాయం కోసమే నాటుసారానా అన్న ప్రభాతవార్తపై ప్యాపిలి పోలీసు అధికారులు స్పందించి సారాబట్టీలపై దాడులు నిర్వహించారు. ప్యాపిలి పోలీసుస్టేషన్ పరిధిలని కలచట్ల గ్రామ సరిహద్దు వంకలో సారా బట్టీలను నిర్వహిస్తున్న సమాచారం మేరకు ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. నాటుసారా బట్టీల వద్ద పోలీసుల రాకను పసిగట్టిన రాళ్ళతాండకు చెందిన కృష్ణానాయక్ పరారు కాగా బట్టీల దగ్గర సారా తయారీకి సిద్దంగా ఉన్న 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి ఐదు లీటరల్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నాటుసారా తయారు చేసినా, విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. సారా తయారీ, విక్రయాలపై సమాచారం అందించిన వివరాలను గోప్యంగా ఉంచుతామని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ దాడులలో పోలీసులు పాల్గొన్నారు.



## మన పూర్వికుల ప్రాణ త్యాగమే నేటి స్వాతంత్ర్యం

**-"నేషన్ ఫస్ట్ అల్వేస్ ఫస్ట్" నినాదాన్ని పాటిద్దాం**

**కర్నూలు విద్య, ఆగస్టు 16, ప్రభాతవార్త:** బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుండి విముక్తి కల్పించేందుకు నాడు మన పూర్వికులు చేసిన ప్రాణత్యాగమే నేటి స్వాతంత్ర్యం అని డా.సిబి రమేష్ బాబు అన్నారు. స్థానిక బళ్లారి చౌరస్తాలో సమీపంలోని సి బిఆర్ కర్నూలు రమేష్ హాస్పిటల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా డా.బి రమేష్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1947 ఆగష్టు 15న బ్రిటిష్ సామ్రాజ్యం నుండి స్వాతంత్ర్యం పొందిన రోజును మనం ప్రతి సంవత్సరం ఈవేడుకలు జరుపుకోవడం యావత్ భారతవణి గర్వించాల్సిన రోజుగా భావించాలన్నారు. భారత దేశానికి మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కొత్త ఢిల్లీలో ఎర్రకోటపై మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించారన్నారు. బ్రిటిష్ పాలన నుండి మన స్వాతంత్ర్యం కోసం ధైర్యంగా పోరాడిన మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగధనలను ఈరోజు స్మరించుకుంటున్నామన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, పుచ్చం పల్లి సుందరయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, సరోజినీనాయుడు, టంగుటూరి ప్రకాశం పంతులు వంటి ఎందరో యోధులైన నవాబ్, నవాబ్ సిరాజుద్ దౌలహ్, మైసూర్ పాలకులు హైదర్ అలీ, టిప్పు సుల్తాన్ తదితరుల త్యాగాలను కూడ మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విభిన్నమైన మరియు గొప్ప సంస్కృతిని కలిగే ఉండే ప్రత్యేకత మన భారతదేశంలో ఉంది. శక్తివంతమైన సామర్థ్యం గల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసే శక్తి మనకు ఉందన్నారు. మరోవైపు మన పర్యావరణంలో అనేక వాతావరణ మార్పులు సహజ వనరుల సంపద అంతరించి పోతున్న భయం వెంటాడుతోంది. వాటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఉషాకాంత్, ప్రియదర్శిని, సురేష్, కవిత, మౌనిక, నాగమణి, పర్విన్, శిల్పా కళ్యాణ్, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## 18న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తుగ్గలి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెండేకల్ ఆర్‌ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు ఈ నెల 18వ తేదీన ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పెండేకల్ ఆర్‌ఎస్ జిల్లా పరిషత్ పాఠశాలలో జరుపుకోవడం జరుగుతుందని పూర్వ విద్యార్థులు నేసె రాజేష్, అట్లా దివాకర్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పెండేకల్ ఆర్‌ఎస్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించి వివిధ స్థాయిల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 16ఏళ్ల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పూర్వపు విద్యార్థులమైన తమ కలయిక వెనుక ఎంతోమంది తమ స్నేహితుల కృషి ఉందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా తోటి మిత్రులతో విద్యార్థి దశలో జరిగిన మధురాస్మృతులను నెమరు వేసుకోవడం, తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను కలుసుకోవడం గురువులు, విద్యార్థుల మద్య జరిగిన తీపి జ్ఞాపకాలను పంచుకోవడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని పూర్వపు విద్యార్థులంతా కలిసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ఆ పూర్వపు విద్యార్థులు ప్రవళిక, అట్లా ఉషారాణి, పావని, నాగలక్ష్మి, లలిత, షేక్ హసీనా, అంజలి, రమీజా, యామిని, భార్గవి, కారం గణేష్‌రెడ్డి, ఓజం మనిధర్, నబీరసూల్, బాలు ,రామచంద్ర, సుమన్, సుధాకర్ తదితరులు కలుసుకోవడం జరుగుతుందన్నారు.



## రేపు అవోపా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

**ఆదోనిలీగల్, ఆగస్టు16, ప్రభాతవార ;** ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతిరామ్ ఆస్పత్రి, ఆరోగ్య సౌజన్యంతో ఈనెల 18వ తేదీన ఆదివారం దాత కాకుబాళ్ నగేష్ సమక్షంలో ఉచిత కంటి ఆపరేషన్లు చేపడుతున్నట్లు ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు ఉచిత కంటి ఆపరేషన్లకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని పట్టణంలోని ఎస్‌కేడీ కాలనీ 3వ రోడ్డులోని అయ్యప్పస్వామి గుడి వద్ద నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కంటి సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో నిరుపేదలకు ఉచితంగా మందులు, ఉచిత కంటి వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి వారి కళ్లల్లో వెలుగులు నింపడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవోపా కార్యదర్శులు నాయకంటి రఘు, కోశాధికారి వెంకటేశ్వర్లు, డా.రంజిత్, అవోపా మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతశ్రీ, గీతశ్రీదేవి, అనూష తదితరులు పాల్గొన్నారు.



## గులాబీరంగు పురుగు ఉధృతిని అరికట్టవచ్చు

**ఆదోని రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే పత్తిపంటలో గులాబీరంగు పురుగు ఉధృతిని అరికట్టవచ్చని ఎస్‌ఏబిసి ప్రెసిడెంట్ డాక్టర్ భగీరథ చౌదరి, కీటక శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం నంద్యాల డాక్టర్ శివరామకృష్ణ, కోఆర్డినేటర్ కెవికె బనవాసి కె రాఘవేంద్ర చౌదరిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో పత్తిపంటలో గులాబీరంగు పురుగు నివారణలో భాగంగా 50ఎకరాలలో పిబికెఎన్‌ఓటి క్షేత్రప్రదర్శన చేయడం జరిగింది. ఇందులో గులాబీరంగు పురుగు నివారణకు ఎకరాకు 160 పిబికెఎన్‌ఓటిలను ఎంపిక చేసుకున్న పత్తి మొక్కలకు కట్టించే విధానాన్ని మరియు రైతులకు శిక్షణ మరియు ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన క్షేత్రం నంద్యాల మరియు ఎస్‌ఏబిసి వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త విష్ణువర్ధన్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం నంద్యాల, విస్తరణాధికారి ఎస్‌ఏబిసి జోద్‌పూర్ భరద్వాజ్‌తో పాటు డిఆర్‌సి కర్నూలు గిరీష్, సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ కుమారిఇ, ఏఓ అశోక్ కుమార్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## రైతుల కొనుగోలుపై బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలి

**- పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్**
**- పంట నమోదు తనిఖీలో పత్తికొండ ఏడిఏతో ఏఓ..**

**వెల్దుర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రైతుల ప్రతి కొనుగోలుపై దుకాణదారులు తప్పనిసరిగా బిల్లు లాట్ నెంబర్ వేసి ఇవ్వాలని పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని ఆశ్రిత క్రాప్ కేర్ సెంటర్, వెంకటరమణ ట్రేడర్స్ పురుగుల మందుల దుకాణాలను శుక్రవారం ఏడిఏ మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాషతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయా దుకాణాలలో రికార్డులను పరిశీలించి దుకాణదారులకు తగు సూచనలు చేశారు. స్టాక్, ధరల పట్టికలను దుకాణం బయట ఏర్పాటుచేయాలన్నారు. లైసెన్స్, అనుమతిపత్రాలను, గోడౌన్‌లో ఉన్న పురుగు మందుల నిల్వలను తనిఖీ చేశారు.



**-పంట నమోదు తనిఖీ:** మండలంలోని చెరుకులపాడు, వెల్దుర్తి గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమాన్ని ఏడిఏ, ఏఓతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలో ఖరీఫ్‌లో పంటసాగుచేసిన ఏ ఒక్క రైతుని వదలకుండా రైతుసేవాకేంద్రం, గ్రామ విఆర్‌ఓతో కలిసి పంటనమోదు చేయాలని ఆదేశించారు. పంటలు సాగు చేస్తున్న రైతుసోదరులు మీ గ్రామంలోని రైతుసేవాకేంద్రంలో సిబ్బందిని సంప్రదించి తప్పనిసరిగా పంటనమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్, ఏఓ అక్బర్‌బాష, వెల్దుర్తి రైతు సేవాకేంద్రం సిబ్బంది రమీజ్, బందేనవాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కక్షలకు దూరంగా ఉండండి

**- శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవించాలి**



**ఆలూరురూరల్, ఆగస్టు16, ప్రభాతవార్త:** ప్రజలు గ్రామాల్లో రాజకీయ కక్షలకు దూరంగా ఉండాలని, శాంతియుత వాతావరణంలో జీవించాలని ఆలూరు సీఐ శ్రీనివాస నాయక్, ఎస్ఐ నరసింహులు తెలిపారు. శుక్రవారం ఆలూరు మండలంలోని మొలగవెల్లి గ్రామంలో మారెమ్మ అవ్వ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవలే జరుగుతున్న కొన్ని సంఘటనలు దృష్టిలో ఉంచుకుని ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే దేవాలయాల్లో కూడా దొంగతనాలు ఎక్కువయ్యాయని ఆలయ కమిటీ నిర్వాహకులు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగలను సులువుగా గుర్తించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎంపిటిసి బంగారు పటేల్ యాదవ్, అంజనయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు సన్మానం

**పత్తికొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త :** పత్తికొండ సబ్ జైలులో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న చంద్రమోహన్‌కు రాష్ట్రపతి అవార్డు, సబ్ జైలు వార్డెన్ సోమన్న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు పొందినందుకు శుక్రవారం సబ్ జైలు సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సబ్ జైలు సిబ్బంది వారిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్బంగా సబ్ జైలు సిబ్బంది మాట్లాడుతూ సబ్ జైలు ఖైదీలతో కలిసి పనిచేసే వారికి అన్ని సేవలు అందిస్తూ ఎలాంటి సమస్యనైనా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఖైదీల ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపి వారి కొడుకుల మాదిరిగా చూసుకుంటూ విధులు నిర్వహించారన్నారు. వారి సేవలను గుర్తించి అవార్డులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరి సహాయ, సహకారాలతో తమకు అవార్డులు వచ్చాయని అవార్డు గ్రహీతలు చంద్రమోహన్, సోమన్నలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సిబ్బంది సుధాకర్, సిరాజ్, రాజశేఖర్, దస్తగిరి, వెంకటేశ్వర్లు, సలాం తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలో ప్రతిభ కనపరిచి విద్యార్థులకు బహుమతులు

**గోనెగండ్ల ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఉన్నత పాఠశాలలో 2023-24 పదవ తరగతి పరీక్షలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు ఉస్మాన్ భాషా తన సొంత డబ్బులను విద్యార్థులకు బహుమతిగా అందజేశారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షలో ప్రతిభ కనపరిచిన రూపారాణి అనే విద్యార్థినికి రూ. 3వేలు, షైనాజ్‌కు రూ. 2వేలు, ఐశ్వర్య అనే విద్యార్థినికి రూ. వెయ్యిలను పాఠశాల హెచ్ఎం నాగభూషణం, ఉపాధ్యాయులు నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉండేందుకు గాను ఈలాంటి బహుమతులు అందజేయడం చాల మంచి విషయం అని పిల్లల తల్లిదండ్రులు కొనియాడారు. అలాగే గత 15 సంవత్సరాలుగా విద్యార్థులు ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.



## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు16, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅభిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## కానిస్టేబుల్ ప్రసాద్‌కు ఉత్తమ కఠిన సేవ పతకం అవార్డు

**ఆలూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

కర్నూలు ఏపిఎస్‌పి-2వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్‌కు ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా అడిషనల్ కమాండర్ ప్రభు కుమార్ చేతుల ఉత్తమ కఠిన సేవ పతకం అవార్డు అందుకున్నారు. ఈ సందర్బంగా బంధువులు మొలగవల్లి కొట్టాల రాజు, ప్రసాద్, దేవపుత్ర, స్నేహితులు మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ జిల్లా అధికారుల మెప్పు పొంది అవార్డును అందుకోవడం చాలా సంతోషకరమన్నారు.



## ప్రభుత్వ వైద్యశాలలో పారిశుద్ధ్య కార్మికులకు విశ్రాంతి గది ఏర్పాటు చేయాలి


**: పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలి**
**: ప్రభుత్వం తక్షణమే రూ.26వేలు వేతనం పెంచాలి**
**: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించే విదంగా వైద్యాధికారులు చొరవ తీసుకోవాలి**
**- సిఐటియు డిమాండ్**

**ఆత్మకూరు, ఆగస్టు16, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలను ప్రతి రోజు శుభ్ర పరిచి, రోగులకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యశాల పారిశుద్ధ్య కార్మికుల సమస్య లను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణదీర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాత్రి వేళ సమయంలో పారిశుద్ధ్య కార్మికులకు విశ్రాంతి గది లేక రాత్రి అంతా బయటనే పడిగాపులు కాసుకుంటూ విధులు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులతో సమానంగా వైద్యశాల పారిశుద్ధ్య కార్మికులకు రూ.26వేలు వేతనం ఇచ్చే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ పారిశుద్ధ్య కార్మికులను ఆప్కాస్‌లో కలిపి ప్రతినెలలో క్రమం తప్పకుండా జీతాలు అందించే విదంగా ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించి కార్మికులకు అండగా నిలవాలన్నారు. పని ఒత్తిడి పెరిగి చాల మంది పారిశుద్ధ్య కార్మికులు ఆనారోగ్యలకు గురవుతున్నారని తెలిపారు. దళారి వ్యవస్థను రద్దు చేసి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందించే విదంగా వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళన కార్యక్రమాలకు సిద్దమవుతామని హెచ్చరించారు.



## ఉత్తమ సేవా పురస్కార అవార్డు అందుకున్న ఏఓ ఉమర్

**వెలుగోడు, ఆగస్టు 16, ప్రభాతవార్త:** వెలుగోడు మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న సయ్యద్ ఉమర్ ఉత్తమ సేవా పురస్కారాన్ని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా ఉత్తమసేవా పురస్కార అవార్డును జిల్లా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టరు రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందని ఏఓ ఉమర్ అన్నారు. అంతేకాకుండా వెలుగోడు పట్టణానికి పురసాని అసిఫ్ అలిఖాన్, వెలుగోడు గిరిజన వైద్యశాలలో ఆశా వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ ముంతాజ్‌లు కూడ సేవా పురస్కార్ అందుకున్నారు.



## అజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన పలువురు

**అవుకు, ఆగస్టు 16, ప్రభాతవార్త:** జనసేన అవుకు మండల అధ్యక్షులు అజిత్‌రెడ్డి మరియు నాయకులు ఎవి ప్రసాద్, నరేష్‌ల ఆధ్వర్యంలో అవుకు బలిజ సంఘం నాయకులు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన గాజుల కృష్ణకుమార్ (ఎక్స్ ఆర్మీ), పోతుల మురళీ, ఆకుల వెంకటేశ్వర్లు జనసేన పార్టీ సిద్దాంతాలు నచ్చి పార్టీలో భాగస్వామ్యం కావాలని చేరుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి ప్రత్యేక స్థానం కల్పిస్తామని మరియు పార్టీలో చేరినందుకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జనసేన పార్టీలో చేరడం వల్ల పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు బలంగా నమ్ముతున్నట్లు వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు బలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 26న ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**తుగ్గలి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామలింగయ్యపల్లి గ్రామంలో ఈ నెల 26న త్రైత్ర సిద్ధాంతం ప్రబోధాసేవ సమితి ఇందు జ్ఞానవేదిక రామలింగయ్య పల్లి ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు సురేంద్రబాబు, హరిచంద్రలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి జొన్నగిరి ఎస్ఐ చంద్రను మర్యాద పూర్వకంగా కలుసుకుని త్రైత్ర సిద్ధాంత భగవద్గీద గ్రంథాలను అందచేసి వారి అనుమతిని కోరడం జరిగిందని తెలిపారు. ఎస్ఐ చంద్ర ప్రతి ఏడాదిలాగానే గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత్రసిద్ధాంత ప్రబోధా సేవ సమితి రామలింగయ్య పల్లి ఉత్సవ కమిటీ సభ్యులు సూరి, పులిరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనగా అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతి వేడుకలు

**ఆదోనిటౌన్, ఆగస్టు16, ప్రభాతవార్త;** దేశ ప్రధానిగా ఎన్నో సేవలు అందించిన అటల్ బిహారీ వాజ్‌పేయ్ సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక లయన్స్ క్లబ్‌లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ 7వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయ్ దేశానికి ఎనలేని సేవలు అందించారన్నరు. ముఖ్యంగా పాకిస్థాన్తఓ సత్సంబంధాలు, లాహోర్‌కు బస్సు యాత్ర, పోక్రాన్ అణుపరీక్షలు, పేదల కోసం గృహాలు,, ఆర్థిక సాంకేతిక రంగాల్లో విశిష్టమైన సేవలు అందించారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీకాంత్ గుప్తా, సభ్యులు వన్నపరాజు తదితరులు పాల్గొన్నారు.



# నెహ్రూనగర్ జెడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి టాఫర్‌గా నిలిచిన కొమ్ము రాఘవి

- రాఘవికి రూ.25వేలు ప్రోత్సాహకబహుమతి అందజేసిన పాలూరి వెంకటేశ్వర్లు
- ప్రతిభగల విద్యార్థులకు అర్థిక సహకారాలు అందిస్తున్న దాతలకు అభినందనలు
- నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్



**పగిడ్యాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

పగిడ్యాల మండలం నెహ్రూనగర్ జెడ్పీపాఠశాలలో 2023 - 24 విద్యాసంవత్సరంలో నిర్వహించిన 10వ తరగతి పరీక్షల్లో పాఠశాల టాఫర్‌గా నిలిచిన కొమ్ము రాఘవికి 78వ స్వాతంత్ర్యదినోత్సవం సంద్భంగా రూ.25000లు ప్రోత్సహక బహుమతిని దాత మాజీ ఎంపిటీసి పాలూరు వెంకటేశ్వర్లు అందజేయగా పగిడ్యాల సింగిల్‌విండో మాజీ చైర్మెన్ కట్టుబడి శ్రీనివాసులు రూ. 5000లు సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి సమక్షంలో అందజేసినట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి. శేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 10వ తరగతిలో 552మార్కులు సాధించి పాఠశాల టాఫర్‌గా నిలిచిన కొమ్ము రాఘవికి గుజ్జుల రెండు తులముల వెండి పతకం అందజేశారన్నారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విజయపాలినికి దాత మేకల మధుకుమార్ రూ. 15000లు, మహేశ్వరెడ్డి రూ. 5,000లు అందజేశారన్నారు. లెక్కలులో ప్రథమస్థానంలో నిలిచిన పావనికి ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన టీచర్ బి.వెంకటేశ్వర్లు రూ. 5,000లు, 3తులముల వెండి పతకం రవికుమార్ అందజేశారు. 10వ తరగతి పరీక్షల్లో 500మార్కులు సాధించిన 6మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 1000లు చొప్పున ఫిజికల్‌డైరెక్టర్ చంద్రమోహన్ అందజేశారన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థికంగా ప్రోత్సాక బహుమతులను అందజేస్తున్న దాతలందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవీ మాతకి శ్రావణమాస పుట్టింటి చీర-సారే....



**గడివేముల, ఆగస్టు16, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన శ్రీ మత్ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో స్వస్థి శ్రీ క్రోధి నామ సంవత్సరం శ్రావణ శుద్ధ ద్వాదశి శుక్రవారం రోజున సకల శుభాల ఆశీస్సులు కలగాలని శ్రావణమాస చీర సారె కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని 11 రకాల పిండి వంటలు తీసుకొని వచ్చి అమ్మవారికి సమర్పించి శ్రావణ సౌభాగ్యాన్ని పొందారు. శుక్రవారంనాడు ఆలయ అర్చకులు వసంతలక్ష్మి వాసవీమాతకు ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం, తొమ్మిదిన్నర గంటలకు వాసవీ మాతను లక్ష్మి లక్ష్మిదేవిలా తెల్లని మల్లెపూలతో పుష్పార్చన నిర్వహించారు. 11 గంటలకు అమ్మవారికి చీర సారే కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం 12;30 గంటలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా, ఆర్యవైశ్య సోదరులు రాచమడుగు సతీష్ కుమార్, నరహరి వెంకటేశ్వర్లు, రేవూరి మల్లికార్జున, చాటకొండ సుమన్, ఈపూరి మహేష్‌బాబు, రేవూరు సాయి, గూటూరు రమణయ్య, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ

- గ్రామ పరివర్తనా కార్యక్రమ పత్రిక అవిష్కరణ




**కర్నూలు విద్య, ఆగస్టు 16, ప్రభాతవార్తః** సంఘంలో జరుపుకునే ఉత్సవంలో ఒకటైన రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఈసంవత్సరం పర్యావరణ రక్షాబంధన్ పేరుతో ఆగస్టు 18 నుండి 26వ తేది వరకు జరుపుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో నగర సంగచాలక్ మాననీయ డా.చలో వాసురెడ్డి మాట్లాడుతూ వృక్షోరక్షతి రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి. పర్యావరణాన్ని పూజించి రక్షిస్తే పర్యావరణం మనల్ని కాపాడుతుంది. సకల ప్రాణులకు జీవనాధారంగా ఈప్రపంచానికి కావాల్సినవన్ని ఇచ్చి అందరు సుఖ సంతోషాలతో జీవించేందుకు ఉపకరిస్తున్నదే ప్రకృతి. ప్రకృతికి మరోపేరే పర్యావరణం. పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న ప్రతిసారి ఏదో ఒక విపత్తు రూపంలో తన కోపాన్ని మనం చుస్తూనే ఉన్నాం. అలాగే కరోనా సమయంలో పర్యావరణ అవశ్యకత ఎంతో మనం గమనించాం. వృక్షరోపణ (మొక్కలు నాటడం, పెంచడం), జలసంరక్షణ (నీటి పొదుపు), ప్లాస్టిక్ పాలిథిన్ (ఒకసారి వాడి పారవేసేవి) వాడకం తగ్గించే దిశలో మనం అందరిని కలుపుకొని ముందడుగు వేసే విధంగా నగరంలో బస్తిపరివర్తన సమితి అధారంగా రా ష్ట్రీయస్వయం సేవక్ సంఘ్ మన బస్తికోసం పనిచేస్తుంది. జాతీయ పర్యావరణ నివేదిక మేరకు ఒక మనిషి సాధారణంగా జీవించేందుకు 832 చెట్లు అవసరం. నేడు ఒక్కరికి 28 చెట్లు మాత్రమే ఉన్నవి. అత్యవసరంగా మొక్కలు నాటి చెట్ల సంఖ్యను పెంచుకోవాల్సిన అవసరం ఉంది, దాని బాధ్యత మనదే. కార్యక్రమంలో జిల్లా సహ సంఘ్ చాలక్ మాననీయ సూర వెంకరెడ్డి మాట్లాడుతూ ఈసారి మనమందరం పర్యావరణ హిత రక్షాబంధన్ జరుపుకుందాం. నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష మనందరం ఈదేశానికి, ధర్మానికి, పర్యావరణానికి రక్ష అని జరుపుకుందాం. జిల్లాలోని గ్రామాల యందు మన గ్రామానికి కనీసం 100 మొక్కలు నాటుదాం. మన గ్రామంలో కనీసం వంద కుటుంబాలు అయినా చేతి సంచిని వాడే విధంగా చేద్దాం. పర్యావరణ సంరక్షణ మనందరి బాధ్యత. పర్యావరణాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. భూమికి మనం ఏది ఇస్తే అదే తిరిగి మనకు వస్తుంది. పర్యావరణాన్ని సంరక్షించుకుందాం-భావితరాన్ని కాపాడుకుందాం. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకుందాం. మనం నాటే ప్రతిమొక్కకు ప్రతిసంవత్సరం రక్షాబంధన్ రోజు రాఖీకట్టి మొక్కకు పుట్టిన రోజు జరుపుకుందాం. కార్యక్రమంలో జిల్లా ప్రచార ప్రముఖ్ అక్కెం విశ్వనాథ్, నగర ప్రచార ప్రముఖ్ చంద్రశేఖర్, మురళీ కృష్ణ, సాయి, మనోజ్‌లు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన కాంగ్రెస్,జనసేన నేతలు

**పెద్దకడుబూరు,ఆగస్టు 16,ప్రభాతవార్త**



పెద్దకడుబూరు మండల ఎస్ఐగా నూతనంగా భాద్యతలు చేపట్టిన ఎస్ఐ నిరంజన్‌రెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌రాజు,జనసేన మండల అధ్యక్షుడు జిలకర గణేష్‌లు కలిశారు. నూతన ఎస్ఐకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అన్ని పార్టీల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని ఎస్ఐ నిరంజన్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబు,హనుమంతరెడ్డి, తిక్కన్న,జనసేన నాయకులు రాజు,హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి మొగ్గు చూపే వాళ్ల గురించి వైసిపి పార్టీ పట్టించుకోదు..



**ఆదోని అర్బన్,ఆగస్టు 16,ప్రభాతవార్త**

వైసిపి పార్టీ అవినీతికి మొగ్గు చూపే వారిని పట్టించుకోదని వైసిపి పట్టణ అధ్యక్షులు బి దేవా,నాయకులు ఎస్ గోపాల్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మొన్న కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే పార్థసారథి,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడులు వైసిపి పార్టీ మీద విమర్శలు చేస్తూ వైసిపి పార్టీ నుంచి కూటమి పార్టీలో చేరుతున్నా వైసిపి వాళ్లు స్పందించలేదని అన్నారని అయితే గతంలో తెదేపాకి సంబంధించిన వాళ్లందరు కూడా వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపిలో చేరడం జరిగిందన్నారు. ఇలా కొంతమంది ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. వీరు ఏ పార్టీలో స్థిరంగా ఉండరన్నారు. ఎందుకంటే అవినీతికి అలవాటు పడ్డవారు మాత్రమే పార్టీలు మారుస్తుంటారన్నారు. అలాంటి వాళ్ల కోసం మా పార్టీ స్పందించదన్నారు. ఎంపిపి దానమ్మ,పంపాపతి పోతే వాళ్ల వెంట సర్పంచ్‌లు,ఎంపిటిసిలు వెళ్లలేదని పంపాపతి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో వెళ్లడం సహజమేనని అలాగే మధుసూదన్‌శర్మ హంపి దేవాలయాలకు సంబంధించి వేల ఎకరాలు అమ్ముకున్నారని ఈ మధ్యనే మాకు తెలిసిందని మరి కిట్టు అలియాస్ కృష్ణమోహన్ జగనన్న కాలనీలో కొన్ని ఎకరాలు దళారి వ్యవస్థ చేశారని కొంతమంది మీడియా ముఖంగా చెప్పడం ఇవన్నీ కూడా సాయిప్రసాద్‌రెడ్డికి తెలియకుండ జరిగినవేనన్నారు. ఇలాంటి అవినీతి మరకలు ఉన్న వాళ్లను ఎమ్మెల్యే పార్థసారథి ఎలా చేర్చుకున్నారని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అనే పథకాల ద్వారా అధికారంలోకి వచ్చిందని అయితే సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు అందించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్ టౌన్ ప్రధాన కార్యదర్శి తాయన్న,ఎస్‌సి సెల్ సెక్రటరీ గంగాధర్ వాల్మీకి,భద్ర,టిప్పు భాషా,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పూర్వ విద్యార్థి చేయూత

- ప్రతి విద్యార్థి చదువులో రాణించాలని పిలుపు.....

**మిడుతూరు, ఆగస్టు16, ప్రభాతవార్త;**

ఒక విద్యార్థి తాను చదువుకున్న పాఠశాల జ్ఞాపకాలను వీడకుండా, తాను చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతి యేడాది వందల మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహం కింద కొంత నగదు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేస్తున్నారు అడ్వకేట్ ఇస్కాల మురళి శ్రీధర్‌బాబు. తన దాత గుణాన్ని చాటుకుంటున్నాడు. మండలకేంద్రమైన మిడుతూరులో ప్రతి యేడాది జెడ్పీ పాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు అడ్వకేట్ ఇస్కాల మురళి శ్రీధర్‌బాబు, తన మేనత్త, మేనమామలైన సురభి సుభద్రమ్మ, మల్లికార్జునశెట్టిల జ్ఞాపకార్థంగా పెన్నులు, మిఠాయిలు పంచడం జరుగుతుందన్నారు. అలాగే దాదాపు 20 సంవత్సరాల నుంచి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థికి కొంత నగదు ప్రోత్సాహం కింద వీరి జ్ఞాపకర్థంగా అందజేయడం జరుగుతుందన్నారు. దాత ప్రస్తుతం రాజమండ్రిలో ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఇలాగే పూర్వ విద్యార్థులు తమ బడిని, గ్రామాన్ని వదలకుండా బాగా చదువుకునే పేద విద్యార్థులను గుర్తించి, వారు మరింత నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు కావాల్సిన సదుపాయాలు సౌకర్యాలు కల్పిస్తే ఎంతో సాయం చేసిన వారవుతారు.

## బహిరంగ వేలం వేసి దుకాణాలు ప్రారంభించాలి

- సిపిఎం నాయకులు నారాయణస్వామి,షాకీర్




**ఆలూరు,ఆగస్టు 16,ప్రభాతవార్త**

ఆలూరు పట్టణంలోని సంతమార్కెట్‌లో రూఅర్బన్ స్కీంతో రూ.1.20లక్షల నిధులతో నిర్మించిన 29దుకాణాలను,మండల పరిషత్ వాణిజ్య సముదాయం రూ.80లక్షల నిధులతో నిర్మించిన 16షాపులను ప్రారంభించి వెంటనే బహిరంగ వేలం వేయాలని సిపిఎం నాయకులు కెపి నారాయణస్వామి,షాకీర్‌లు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఆలూరు సంత మార్కెట్‌లో ప్రారంభానికి నోచుకోని కూరగాయల వ్యాపార సముదాయంను ప్రారంభించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని నిరసన వ్యక్తం చేశారు. దుకాణాల నిర్మాణం పూర్తయి నాలుగేళ్లు గడిచినా ప్రారంభించకుండ గత పాలకులు నిర్లక్ష్యం చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీకి రూ.లక్షల్లో ఆదాయాన్ని గండికొట్టడమే కాకుండ నిరుద్యోగులు నాలుగేళ్లుగా ఉపాధి కోల్పోయారని మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ,సర్పంచ్ నిర్ణయం తీసుకుని తక్షణమే సంతమార్కెట్ వ్యాపార సముదాయం ప్రారంభించి బహిరంగ వేలం వేయాలని లేనియడల సిపిఎం,డివైఎఫ్ఐ,వివిధ ప్రజా సంఘాల ఆద్వర్యంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరన్న,కృష్ణ,విఠల్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల హక్కులను పరిరక్షించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ



**ఆలూరు,ఆగస్టు 16,ప్రభాతవార్త**

దళితుల హక్కులను పరిరక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ అన్నారు. శుక్రవారం ఆలూరు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా పదవీ భాద్యతలు స్వీకరించిన ఎస్ఐ నరసింహులును ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ముత్యాల గాదిలింగ మాట్లాడుతూ నేటికీ కొన్ని గ్రామాల్లో దళితుల పట్ల వివక్ష,అంటరానితనం,రెండుగ్లాసుల పద్ధతిని అవలంభిస్తున్నారన్నారు. అంతేకాక దళితుల భూములను కొద్దిపాటి అప్పుల రూపంలో ఇచ్చి వాటిని రెవెన్యూ అధికారులకు అధికమొత్తంలో డబ్బులు ఇచ్చుకుని ఆ భూములను పెత్తందారులే అక్రమంగా ఆక్రమించుకుని పట్టాదారు పాస్‌పుస్తకాలు పొంది ఆ పొలాలను సాగు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల సంక్షేమం కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎన్నో చట్టాలు రూపొందించినప్పటికీ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అందడం లేదన్నారు. అలాగే నియోజకవర్గంలో దళితులపై దాడులు పరిపాటిగా మారిందన్నారు. ప్రతి నిత్యం ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతున్నాయన్నారు. కావున ముందస్తుగా చర్యలు తీసుకుని దళితుల హక్కులను పరిరక్షించాలని ఎస్ఐ నరసింహులును కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్,మల్లయ్య, నెట్టికంటయ్య,క్లింటన్,బాలరాజు,బసిగేరప్ప,రాజశేఖర్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా జీతాలు లేవు ఇప్పించండి



**నంద్యాల, హస్పటల్,అగస్టు 16,ప్రభాతవార్త**

నిత్యము రోగుల చేసే అపరిశుభ్రతను శుభ్రము చేసే శానిటేషన్ కార్మికులకు మూడు నెలలుగా జీతాలే లేవని ఇప్పించాలని ప్రభుత్వం అసుపత్రిలో పని చేసే శానిటేషన్ సిబ్బంది కోరారు. శుక్రవారము అసుపత్రిగ అర్‌యంవో డిప్యుటి సూపడెంట వినతి పత్రము అందించయారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ 20సంవత్సరాల నుండి పని చేస్తున్న పారిశుద్య కార్మికుల వేతానలు మూడు నెలలు నాగ్గు నెలలు పెండింగులో ఉంటే ఏ రకంగ డ్యూటీలు చేసి మా కుటుంబాలను పోషించుకోవాలన్నారు. గత నెల 15వ తేదిన నుండి అనేక సార్లు కాంట్రాక్టరు అడుగుతున్న వాయిదాల మీదవాయిదాలు వేస్తున్నారని అమెకు వివరించారు.

## ఎల్.కె.తండా గ్రామంలో పశువులకు టీకాలు

**గడివేముల, ఆగస్టు16, ప్రభాతవార్త;** మండలంలోని ఎల్.కె.తండా గ్రామంలో గడివేముల మండల వెటర్నరీ డాక్టర్ సాయి హరిణి ఆదేశాల మేరకు ఎనిమిల్ హజ్బెండరీ అసిస్టెంట్ గుణశేఖర్, షబానా, హరితలు పశువుల లేగ దూడలకు బ్రూసెల్లా వ్యాక్సిన్ టీకాలు వేశారు. పశువుల చెవులకు ట్యాగ్‌లు వేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు బాబునాయక్, ఐటీడీపీ సేవ నాయక్, వినోద్‌నాయక్, ఆవుల మంద యజమానులు లిబనాయక్, రాజ నాయక్, ముత్యాలి భాయి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 18న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**నందికొట్కూరు,ఆగష్టు 16,ప్రభాతవార్త:** ఈ నెల 18న స్తానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలుకా యూనిట్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ప్రస్తుత అధ్యక్ష కార్యదర్శిలు కె.బాలరాజు, ఆర్.నర్సరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మొదలు అవుతుందని సాయంత్రం ఎన్నికల ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారిగా ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు శ్రీహారి, సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కోశాధికారి బి.శ్రీనువాసులు నియమించడం అయిందని ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులుకె.నాగేంద్రప్ప మరియు జిల్లా కార్యదర్శి ఎస్.తిరుపాలు వ్యవహారిస్తారని, కావున ఎపిజిఇఎ ఉద్యోగుల సంఘం సభ్యులందరు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి



**పాములపాడు, ఆగష్టు 16, ప్రభాతవార్తః** రైతులు పంటల సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయ అన్నారు. శుక్రవారం మండలంలోని వేంపెంట గ్రామంలో పొలంబడి కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన పంట ఉత్పత్తులను రైతులు పండించి ధాన్యాన్ని రైతు ఉత్పత్తి కేంద్రాల ద్వారా అధిక రేటుకు విక్రయించాలని సూచించారు. భూసార పరీక్ష ఫలితాల అధారంగా ఎరువులను వేయాలని తెలిపారు. వరిలో సుడిదోమ నివారణకు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి హేమలత మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం చేపట్టాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఓ ఫణిశ్వర్‌రెడ్డి, ఏఈఓ మద్దిలేటి, ఎంపిఈఓ గాయత్రీ, గ్రామ నాయకులు నెమలి రమణారెడ్డి, కాంతారెడ్డి, రమేష్, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు15,ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**నందికొట్కూరు,ఆగష్టు 16,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తపాల శాఖ(పోస్టల్) ద్వారా అంధిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోష్టల్ ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర తెలిపారు. నందికొట్కూరు పట్టణంలో శుక్రవారం పటేల్ సెంటర్‌లో కళాజాత బృందం ఆట పాటలతో తపాలా శాఖ అంధిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు.పోష్టల్ సేవింగ్ ఖాతాలు, డిపాజిట్స్, సుకన్య సమృద్ధి యోజన, జన సురక్ష స్కీం, బీమా స్కీములు, యాక్సిడెంట్ భీమా(టాటా ఏఐజి) గ్రామీణ తపాల భీమా, పి.ఎం.జేజేవై, ఎం.ఎస్బీఐ సేవలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తపాల శాఖ అధికారులు పాల్గొన్నారు.



## పగిడ్యాల తహశీల్దార్ యం.శివరాముడును సన్మానించిన టిడిపి నాయకులు

**పగిడ్యాల, ఆగస్టు 16, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం తహశీల్దార్‌గా యం.శివరాముడు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈనేపథ్యంలో మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి వర్గీయులు మండలతెలుగుదేశం నాయకులు పండుగ జయ రామిరెడ్డి, మధ్యాహ్నం జయభారత్‌రెడ్డి నూత నంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ యం.శివరాముడును శుక్రవారం కలిసి దుశ్శలు వాకప్పి పూలమాలువేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోపాల్, రామకృష్ణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమసేవలందించిన ఎఎస్ఓ ఎల్లగౌడుకు మంత్రి బిసీ ప్రశంసాపత్రం

-ఎఎస్ఒను అభినందించిన పగిడ్యాల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది

**పగిడ్యాల, ఆగష్టు 16,ప్రభాతవార్త**




నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం తహశీల్దార్ కార్యాలయంలో సహాయ గణాంకాధికారిగా పనిచేస్తున్న ఈడిగ ఎల్లగౌడు ఉత్తమ సేవలను గుర్తించి రాష్ట్రరోడ్డు భవనాల శాఖమంత్రి బిసీ జనార్ధనరెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి 78వ సాంత్రత్ర్యదినోత్సవం వేడుకల సందర్బంగా ప్రశంసాపత్రం అందజేయడం సంతోషదాయకమనీ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది తెలిపారు. సర్వేర్ శ్రీనివాసులు, విఆర్ఓలు, విఆర్ఓలు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సహాయ గణాంకాధికారి ఈడిగ ఎల్లగౌడు రాష్ట్రభవనాల శాఖాధికారి బిసీ జనార్ధనరెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి చేతులమీదుగాప్రశంసాపత్రం అందుకున్న ఈడిగ ఎల్లగౌడును సర్వేర్ శ్రీనివాసులు, విఆర్ఓలు, విఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది అభినందించారు. సహాయ గణాంకాధికారి ఈడిగె ఎల్లగౌడు మాట్లలడుతూ తమ సేవలను గుర్తించి రాష్ట్ర భవనాల శాఖామాత్యులు బిసీ జనార్ధనరెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం సంతోషమనీ, దీంతో చాలా బాధ్యత కూడా పెరిగిందనీ ఇదే స్ఫూర్తితో పాటు రెట్టింపు ఉత్సాహంగా తమ విదులను నిర్వహిసా్తననీ, అభినందనలు తెలిపిన వారందరికీ సహాయ గణాంకాధికారి ఈడిగ ఎల్లగౌడు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ సేవలు అంధించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



**నంద్యాల,ఆగష్టు 16,ప్రభాతవార్త:** సమాచార శాఖలో ఉత్తమ సేవలు అంధించిన సమాచారశాఖ అధికారులకు 78 వ స్వాతంత్ర దినోత్సవం సంధర్భంగా రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి.జనార్ధనరెడ్డి డి.పి.ఆర్.ఓ.ఎ.మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ డి.వీరప్రసాద్, సందీప్‌లకు ప్రశంషా పత్రాలను అందజేశారు.

# శ్రీగిరిలో వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతములు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు16, ప్రభాతవార్త**

శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానం శ్రావణ రెండవ శుక్రవారం రోజున ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించడం జరిగింది. ఈక్రమంలోనే ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన ్న చంద్రవతి కల్యాణమండపంలో ఏర్పాటు చేయగా మొత్తం 1500 మందికి పైగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతంలో ముత్తైదువులు పాల్గోనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న వారితో పాటు స్థానికంగా దేవస్థానం కార్యలయంలో నమోదు చేసుకున్న వారు, స్థానికులతో పాటు పలు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ వ్రతాన్ని జరిపించుకున్నారు. ఈక్రమంలోనే వరలక్ష్మి వ్రతంల శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు దంపతులు పాల్గోన్నారు. కాగా ఈ వ్రతాలకు కావాలసిన పూజాద్రవ్యాలన్నింటిని దేవస్థానమే సమకూరి ్చంది. కాగా వ్రత కార్యక్రమంలోపాల్గోనే ప్రతీ ముత్తైదువుల కోసం వేరు వరుగా కలశాలను నెలకోల్పి శాస్త్రోక్తంగా ఈవ్రతం జరిపించబడింది. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు జరిపించబడ్డాయి. అదే విధంగా వ్రతాన్ని జరిపించుకున్న ముత్తేదువులందరికి మెట్టమొదటిసారిగా చీర, రవికవస్త్రం, తులసి మొక్క



అందజేయడం జరిగింది. వ్రతాన్ని జరిపించుకున్న వారందరికి చీర, రవికవస్త్రం, పూలు, గాజులు, తులసీ మొక్క, శ్రీశైలప్రభ మాసపత్రిక, ప్రసాదం, శ్రీస్వామిఅమ్మవార్ల కైలాస కంకణాలు కూడా అందజేయడం జరిగింది. అదే విధంగా ముత్తైదువులందరికి ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామిఅమ్మవార్ల దర్శనం కల్పించబడింది. తదనంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు ముత్తైదువులందరికి అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈఓ ఆర్.రమణమ ్మ, ఆలయ సహయకార్యనిర్వహణాదికారి ఎం.హరిదాసు, అధ్యాపక ఎమ్.పూర్ణానందం, పలువురు అర్చకస్వాములు, వేదపండింతులు, పలు విబాగాల పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గోన్నారు.



## శ్రీశైలంలో నా అనుమతులతోనే జరుగుతున్నాయి : ఈఓ పెద్దిరాజు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు16, ప్రభాతవార్త**



శ్రీశైలక్షేత్రంలో పరిపాలన, అయా అంశాలల్లో అన్ని నా అనుమతులతోనే జరుగుతున్నాయని శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు స్పష్టంచేసారు. ఇటివలికాలంలో జరిగిన అంతర్గత బదీలీల తీరుతేన్నులపై ప్రభాతవార్త ఈఓతో కార్యలయంలో ముచ్చటించగా తనకు తెలియకుండా ఏమి జరగవు, నేనే గా ఉత్తర్వులు జారీ చేసేది అన్ని విషాయాలు నాకు తెలిసే జరుగుతాయని వెల్లడిపరిచారు. శ్రీశైలక్షేత్రం ఇంజనీరింగ్ పనుల్లో జరిగే అక్రమాలు కూడా తెలసే జరుగుతున్నట్లేగా...? పనుల అసంపూర్తిగా ఉన్నా బిల్లుల చెల్లింపుల్లో తేలిసే జరుగు తున్నట్లేగా...? గుత్తేదారుడు నాణ్యతకు తిలోధకాలు ఇచ్చే విధంగా పనులు నిర్వహించినా చెకు ్కల మీదా సంతాకాలు కూడా తెలిసే చేస్తున్నట్లేగా...? ఇంజనీరింగ్ అధికారి చెప్పేవి, చెయించేవి అన్ని తెలిసి చేస్తున్నట్లేగా...? క్షేత్రంలో అనుమతులు లేకుండా జరిగే పనులన్ని కూడా తెలిసే జరుగుతున్నాట్లేగా...? క్షేత్రంలో జరుగుతున్న పనులపై కమీటి వేసినా అవి పనిచేయడం లేదన్న సంగతి కూడా తెలిసినటే ్లగా...? ఇంజనీరింగ్ విబాగంలో నామినేషన్, కొటేషన్ల పేరిటా లక్షాలాధి రూపాయాల పనులు చేయించి కొందరు ఇంజనీర్లు సోమ్ముచేసుకుంటన్న విషయం కూడా క్షేత్రపాల నాధికారికి తెలిసినట్లేగా...? గత ఈఓ హయంలో నిరాకరించిన, నిలిచిపోయిన పెద్ద మొత్తం బిల్లులు అన్ని తెలిసిచేసినట్లేగా...? ఇదేక్కడి మౌనవ్రతం స్వామి అంటూ ఉధ్యోగులు గుసగుసాలా డుకుంటున్నారు. ఈ మౌనవ్రతం వెనుక నడిపించే శక్తి వెనుక ఏమైన ఉందా...? అన్నది కూడా క్షేత్రంలోని ఉధ్యోగుల్లో, క్షేత్రవాసుల్లో చర్చానీయాంశంగా మారింది. అన్ని తెలిసి జరుగుతున్నప్పుడు మల్లన్న సోమ్ము పనులు పూర్తి కాకాపోయిన బిల్లు చేలి ్లంపులు సరికాదని తెలిసి ఉండాలి కధా...? శ్రీశైల మల్లన్న భక్తులు ఇచ్చే ప్రతి పైసాకు కూడా జవాబుదారి తనం ఉండాలి కధా...? ఈ అక్రమాలకు, అవకతవకలకు వతా ్తసు పలికితే విజిలేన్స్, ఎసిబి అధికారులు తీగ లాగితే డోంక కదులుతుందని తెలిసి ఉండాలి కధా...? తెలిసినప్పుడు అక్రమాలకు...? ఊతమివ్వడమా క్షే త్రపాలనాధికారి తీరు అంటున్నారు ఉధ్యోగులు కొందరు. లోగుట్టు అంతరంగం అ పరమేశ్వరుడికే ఏరుక అంటున్నారు మల్లన్న భక్తులు.

## వెలుగోడు ఎస్ఐగా విష్ణు నారాయణ

**వెలుగోడు, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



వెలుగోడు ఎస్ఐగా విష్ణు నారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ భూపాలుడు రేవనూరుకు బదిలీ అయ్యారు. ఈమేరకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఎస్ఐ బదిలీలు చేపట్టడంతో విష్ణు నారాయణను వెలుగోడుకు నియమించారు. ఈసందర్భంగా ఎస్ఐ విష్ణు నారాయణ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

## కోవెలకుంట్ల రెవెన్యూ కార్యాలయాన్ని జెసి ఆకస్మికంగా తనికీ



**కోవెలకుంట్ల, అగస్టు 16, ప్రభాతవార్త**

కోవెలకుంట్ల రెవెన్యూ కార్యాలయమును జిల్లా జాయింట్ కలెక్టరు విష్ణు చరణ్ అకస్మికంగా తనికీ చేశారు. శుక్రవారమ సాయంత్రము జేసి కోవెలకుంట్ల తహశీలుదారు కార్యాలయంలో ప్రత్యక్షమైనారు. అక్కడి రికార్డులను చెక్ చేశారు అనంతరము తమశీలుదారు ప్రవీణ్‌కుమారరెడ్డి పలు విషయాలను అడిగి తెలుసున్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని వారిక కావల్సిన పనులను వెంటనే చేసి పంపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు, సిబ ్బంది పాల్గొన్నారు.

## రచ్చుమర్రి మోడల్ స్కూల్‌లో పార్వతి మృతిపైవిచారణ జరిపించాలి



**ఆదోని, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలో మోడల్ స్కూల్‌లో గత పదిరోజుల క్రితం పార్వతి మృతిచెందడం జరిగిందని అయితే పార్వతి మృతివెనక చాలా సందేహాలు వస్తున్నాయని పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పార్వతి మృతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఎమ్మిగనూరు ఇంచార్ ్జ డిఎస్పీ సోమన్నకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పార్వతి మృతి వెనుక చాలా సందేహాలు ఉన్నాయని రాత్రి 7గంటల వరకు పనిచేసిన సిసి కెమెరాలు తర్వాత పనిచేయకపోవడం అలాగే పోస్టుమార్టం రాత్రి 9గంటలకు చేయడం ఇదంతా చూస్తుంటే పలు అనుమానాలకు దారితీస్తుందని ఎందుకంటే పార్వతి విద్యార్థి ఆత్మహత్య చేసుకునే పిరికిపంద కాదని వాళ్ల తల్లిదండ్రులు

## ట్రాప్ కెమెరాలో ఏ అచూకి లేదు

**-పులి పాదముద్రలు కాదు.. -ఎఫ్ఎస్ఓ జ్యోతి స్వరూప్**

**కొత్తపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



మండలంలోని ఎదురుపాడు గ్రామ సమీపంలోని పొలాల్లో గురువారం పులి సంచారమంటూ రైతులు అందోళన చెందారు. దీంతో శుక్రవారం పంట పొలాల్లో పాద ముద్రల కలకలం పేరున శీర్షిక వెలువడిన సంగతి అందిరికి విధితమే. ఈవిషయంపై ఆత్మకూరు ఎఫ్ ఎస్ ఓ జ్యోతి స్వరూప్ వివరణ ఇచ్చారు. అది పులి కాదు అని రైతులు అందోళన చెందవద్దని చెప్పారు. గురువారం రాత్రి 20 మంది సిబ్బందితో 10 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి వెతికామన్నారు. ట్రాప్ కెమెరాలో ఎటువంటి అచూకి లభించలేదన్నారు. చుట్టు ఉన్న పొలాల్లో కూడ ఎటువంటి పాదముద్రలు లభించలేదన్నారు. గురువారం లభించిన పాదము ద్రలు కూడ పులి పాదముద్రలు కాదని కొలతల్లో పొంతనా కూడ లేదన్నారు. రాత్రి వెతుకుతున్న సమయంలో జంగంపల్లి పొలాల్లో సంచరిస్తుందన్నారు. నీటి కుంటల వద్దకు కూడ ఎటువంటి పాదముద్రలు కూడ లేవన్నారు. పొలంలో దొరిన పాదముద్ర కూడ ఏవరో కావాలని వేసిన చేతిగుర్తులాగా ఉందన్నారు. ఆకోణంలో కూడ అరాతీస్తున్నామన్నారు. ఏవరైనా రైతులను భయభ్రాంతులకు గురిచేసేందుకు అలా చేశారా అన్న విషయంపై విచారిస్తున్నామన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా చుస్తామన్నారు.

# ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్‌లో.. శాంతిభ్రదతలపై ప్రత్యేక దృష్టి

**: ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తే శిక్ష తప్పదు**
**: రేషన్ మాఫియా ఆన్‌లైన్ జూదం, నాటుసారా గంజాయి, మట్కాపై ఉక్కుపాదం**
**: ఆకతాయిల ఆటలు అరికట్టే విదంగా పోలీసుల సేవలు విస్తృతం చేస్తాం**
**: ఆవేశాలతో ప్రాణాలు తీసుకోవద్దు సమస్యలు పోలీసుల దృష్టికి తీసుకరాండి**
**: ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడిన ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారి రామాంజి నాయక్**



**ఆత్మకూరు, ఆగస్టు16, ప్రభాతవార్త:**

పోలీసు సబ్ డివిజన్‌లో శాంతి భద్రతాలపై ప్రత్యేక దృష్టి సారించే విదంగా ప్రజలకు పోలీసు సేవలు అందిస్తామని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ప్రభాతవార్తతో శుక్రవారం ప్రత్యేకించి మాట్లాడారు.. ఆత్మకూరు, నందికొట్కూరు, శ్రీశైలం సర్కిల్‌ల పరిధిలో జరిగే ఆసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి రేషన్ మాఫియా, ఆన్‌లైన్ జూదం, నాటుసారా, గంజాయి, బెల్టుషాప్‌లతో పాటు ఇతర ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాసే వారి భరతం పట్టే విదంగా పోలీసుశాఖ ఉక్కుపాదం మోపుతుందని అన్నారు. ముఖ్యంగా రాత్రివేళ సమయంలో రేషన్ బియ్యంను తరలిస్తున్న అక్రమార్కులపై పోలీసు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అరికట్టే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యంగా వాహనదారులైన ట్రాక్టర్లు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగ్గా ప్రతి ఒక్కరు లైసెన్సు, ఇన్సు రేన్సు ఉండే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో వాహనదారులకు ఏదైన రోడ్డు ప్రమాదం జరిగితే ఇన్సు రేన్సు వచ్చే విదంగా వాహనదారులు చూసుకోవాలని వివరించారు. పోలీసు సబ్ డివిజన్ పరిధిలో అధికంగా చిన్న చిన్న ఘర్షణలు చేసుకోని గ్రామీణ ప్రాంతాలలో రాజకీయాల జోక్యంతో పోలీసులను ఆశ్రయించడం అధికంగా జరుగుతుందన్నారు. ఎలాంటి రాజకీయ నాయకుల జోక్యం లేకుండా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో 24గంటలు ప్రజలకు సేవలు అందించే విదంగా ముందుంటామని సూచించారు. బార్య భర్తలు ప్యామిలీ విషయాలలో చిన్న వివాదస్పదలు చేసుకుంటూ బార్యభర్తలు విడిపోతే పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే తల్లిదండ్రులే క్షణిక ఆవేశంతో కుటుంబాలు వీడిపోయో విదంగా చూసుకోవడం సరైంది కాదన్నారు. సమస్యల పరిష్కారం కోసమే పోలీసుశాఖ ప్రత్యేక సేవలు అందించే విదంగా ముందుకు వెళ్తామని అన్నారు. సమాజంలో సెల్‌పోన్‌లో మైకంలో యువత్ పిల్లలు అధికంగా చెడిపోతు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. పిల్లలు ఈ వ్యవస్థను సర్వనాశనం చేయడానికి సెల్‌పోన్‌లు కారణమని తెలిపారు. తమ పిల్లలను ఆదుపులో పెట్టుకునే బాధ్యత తలిదండ్రులపైనే ఉందన్నారు. మొబైల్ జూదానికి ఆన్‌లైన్ గేమ్‌లకు అలవాటు పడి యువత చిన్న వయస్సు నుంచి తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఏదైన ప్రజా సమస్యలు ఉంటే ఆ సమస్యను పరిష్కరించేందుకు డిఎస్పీ రామాంజినాయక్ 9121101180 పోన్ ద్వారా సమాచారం ఇస్తే గ్రామంలో జరుగుతున్న ఆసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంచే విదంగా కృషి చేస్తామని అన్నారు. ఏదైన సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు.

**రౌడీషీటర్‌ల ఆరాచకాలపై ప్రత్యేక నిఘా...** పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఆరాచాకాలు చేస్తున్న రౌడి షీటర్‌లపై పోలీసు వ్యవస్థ ప్రత్యేక నిఘా ఉంచిందని డిఎస్పీ రామాంజి నాయక్ వివరించారు. ఆత్మకూరు, శ్రీశైలం, నందికొట్కూరు సర్కిల్ పరిధిలో రౌడి షీటర్‌ల కదలికలపైన ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామని అన్నారు. ఆసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తు అవినీతి అక్రమాలకు పాల్పడి ప్రజలపై ఇష్టారాజ్యంగా వ్యవహరించి దాడులు, దౌర్జన్యాలు చేస్తే పిడియాక్టు కేసులు నమోదు చేసి ఊరు బహిష్కరణ చేయక తప్పదని రౌడిషీటర్‌లకు ఘాట్‌గా హెచ్చరిక జారీ చేశారు. శాంతి భద్రతాలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు ప్రజా సేవల కోసం ఆత్మకూరు పోలీసులు పనిచేయడంలో ముందుకు వెళ్తారని వివరించారు.

## కాలువలను తలపిస్తున్న రోడ్లు...

**- గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం**
**- పట్టించుకోని అధికారులు**
**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**హాలహర్వి, ఆగస్టు16, ప్రభాతవార్త;**

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని మహానీయులు, రాజకీయ నాయకులు చెబుతున్నారు. ప్రతియేటా గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేస్తున్నా గ్రామాల్లో మాత్రం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. వివరాల్లోకి వెళితే.... మండలంలోని బాపురం, బల్లూరు, గూళ్యం, చింతకుంట, విరుపాపురం తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. గూళ్యం, చింతకుంట, బల్లూరు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు లేకపోవడంతో వర ్షం నీరు రోడ్లపై నిల్వ ఉంటున్నాయి. దీంతో పారిశుద్ధ్యం లోపించి రోడ్లన్నీ బురదమయంగా మారాయి. దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బాపురంలో బీసీ కాలనీలో డ్రెయినేజీ కాలువలు లేకపోవడంతో వర ్ష నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. చిన్నపాటి వర ్షం వచ్చినా రోడ్లపై నీరు ప్రవహిస్తుండడంతో రోడ్లు కాలువలను తలపిస్తున్నాయి. పారిశుద్ధ్యం లోపించడంతో దోమల బెడద ఎక్కువగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య వాఆరణ పనులు, సీసీ రోడ్లును నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## వెల్దుర్తి నూతన ఎస్సైగా పదవీబాధ్యతలు చేపట్టిన అశోక్

**వెల్దుర్తి, ఆగస్టు16, ప్రభాతవార్త**



వెల్దుర్తి ఎస్సైగా అశోక్ శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌కు ఎస్సై చేరుకోగానే ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్స్, పిసిలు, హోంగార్డులు పూలబొకె ఇచ్చి సాదరంగా ఆహ్వానించి పరిచయం చేసుకున్నారు. ముందుగా జాతీయరహదారి ప్రక్కన ఉన్న అభయాంజనేయస్వామిని దర్శించుకొని పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. పోలీస్‌స్టేషన్‌లో వేదపండితులు యార్లపాటి శ్రీధర్‌శర్మ అర్చకత్వమున పూజాకార్యక్రమాల అనంతరం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పదవీబాధ్యతలు చేపట్టిన వెల్దుర్తి నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజలు పోలీస్‌శాఖకు సహకరించాల న్నారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారెవరైనా వదిలిపెట్టేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, నాటుసారా, పేకాట, బెల్టుషాపు, బెట్టింగ్ నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మండలంలోని రామళ్లకోట గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంత జీవనం గడపాలని ఎస్సై ప్రజలకు సూచించారు.

## నకిలీ పత్రాలలో భూ కబ్జా..!

**- న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన భాదితులు**

**పెద్దకడుబూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో నకిలీ పత్రాలతో తన సోదరుడి కుటుంబ సభ్యులు భూకబ్జా చేశారని తమకు న్యాయం చేయాలని కల్లుకుంట గ్రామానికి చెందిన మహమ్మద్ దేశాయ్ శుక్రవారం పెద్దకడుబూరు పోలీసులను ఆశ్రయించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మా తల్లిదండ్రులకు ఐదు మంది సంతానం అని మహ్మద్ ఉస్మాన్ దేశాయ్, అబ్దుల్ ఘనీ దేశాయ్, అబ్దుల్ హమీద్ దేశాయ్, దేశాయ్ అహ్మద్, ఫరీద్ దేశాయ్‌లు అన్నదమ్ములమని ఇందులో మా అన్నలు మహ్మద్ ఉస్మాన్, అబ్దుల్ ఘనీ, అబ్దుల్ హమీద్‌లు మృతిచెందారన్నారు. మహ్మద్ ఉస్మాన్ దేశాయ్ అనే వ్యక్తికి చనిపోయేంతవరకు వివాహం కాలేదని మిగతా సోదరులందరికి వివాహాలు అయినట్లు తెలిపారు. మృతిచెందిన తన సోదరుడు ఉస్మాన్ దేశాయ్‌కి కల్లుకుంట గ్రామంలో సర్వేనంబర్ 312లో 99సెంట్లు, స.నం 389లో పైకి 3.60ఎకరాలు మొత్తం 4.59ఎకరాల భూమి ఉండేదని సదరు భూమికి పెద్దకడుబూరు తహశీల్దార్ మరియు రెవెన్యూ అధికారులు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చారని తెలిపారు. అయితే మా సోదరుడు మహ్మద్ ఉస్మాన్ ఆస్తి అతని మరణానంతరం మాకు రావాల్సిన వాటా రాకుండ మా మరో సోదరుడు మహ్మద్ అబ్దుల్ హమీద్ దేశాయ్ మృతిచెందిన తర్వాత అతని కుటుంబ సభ్యులైన భార్య దేశాయ్ హజ్రత్‌బీ కుమారులు అమీర్, ఖలందర్, అకీం, ఉసేన్‌లు తప్పుడు మరణ, ఫ్యామిలీ పత్రాలను సృష్టించుకుని కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వాపోయారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న నెల తర్వాత చూస్తే మా అన్న మహ్మద్ ఉస్మాన్ దేశాయ్ పేరిట ఉన్న భూములు మాకు తెలియకుండ కబ్జా చేశారని ఆరోపించారు. తప్పుడు పత్రాలతో కబ్జా చేసిన వారిని, తప్పుడు పత్రాలు ఇచ్చినకల్లూరు సబ్‌రిజిస్ట్రేషన్ అధికారులపైన, ఇందుకు సహకరించిన వారిపై కూడా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

## హంద్రీనీవా నీటితో సస్యశ్యామలం చేస్తా : వీరభద్రగౌడ్



**దేవనకొండ, ఆగస్టు 16, ప్రభాతవార్త**

గత వైసిపి పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు ఎటువంటి నిధులను విడుదల చేయలేదని ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు అభివృద్ధికి కృషి చేస్తామని దేవనకొండ మండలంలోని హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టు ద్వారా పొలాలను సస్యశ్యామలం చేస్తానని ఆలూరు టిడిపి ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం పందికోన రిజర్వాయర్‌ను సందర్శించి కాలువలకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని వేదావతి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ.1980కోట్ల నిధులను కేటాయించినప్పటికీ కేవలం రూ.100కోట్లను మాత్రమే విడుదల చేసి పనులు చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్నారే తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. హంద్రీనీవా పెద్ద కాలువల నుండి పందికోన రిజర్వాయర్‌లోకి వచ్చే నీటి మోరిని మరింత పెద్ద మోరీగా నిర్మించి ఎక్కువ నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సకాలంలో వర్షాలు కురవడం లేదని కాలువల ద్వారా వచ్చేనీటిని మండల రైతులు సద్వినియోగం చేసుకుని పంటలు పండించుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పిల్ల కాలువలను పూర్తి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. టిడిపి మండల నాయకులు బడిగింజల రంగన్న, రామారావు నాయుడు, వెంకటస్వామి, కప్ప ట్రాళ్ల మల్లికార్జున, సర్పంచ్‌లు భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి, నాయకులు మలకన్న, ఆకుల వీరేష్, బండ్లయ్య, రాజాసాహెబ్, సుభాన్, చింతా మధుసూదన్, చాంద్ భాషా, జనసేన నాయకులు ఉచ్చీరప్ప, వీరేష్, జగదీష్, నందు, చంటిబాబు పాల్గొన్నారు

# నేను మోనార్క్‌ను నన్ను ఎవరు ఏమి చేయలేరు

**- నియోకవర్గంలో యథేచ్ఛగా కర్ణాటక మద్యం లిక్కర్ దందా**
**- మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్న పట్టించుకోని సెబ్ అధికారులు**

**ఆలూరురూరల్, ఆగస్టు16, ప్రభాతవార్త:**

అసాంఘిక కార్యకలాపాలైన నాటుసారా, కర్ణాటక మద్యం నియోజకవర్గం పరిధిలో ఆయా గ్రామాల్లో ఏరులై పారుతోంది. దీంతో పల్లెల్లో నాటుసారా, కర్ణాటక మద్యంతో గుప్పుమంటున్నాయి. ఏ గ్రామంలో చూసినా వీధి వీధికి ఒకటి చొప్పునా అనధికారికంగా వెలసిన బెల్ట్‌షాప్‌లు అధిక మొత్తంలో విక్రయిస్తూ ధనార్జనే ధ్యేయంగా దండుకుంటున్నారు. ఇంత జరుగుతున్న సెబ్ అధికారులకు తెలియకుండా ఉంటుందా అంటే ఇందుకు ఆయా గ్రామాల్లో ప్రజల నిశ్శబ్దమే వినిపిస్తుంది. ఎందుకంటే సదరు అధికారుల అండదండలు ఉండడం వల్లే తమ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నట్లు తెలుస్తుంది. బహిరంగంగా కర్ణాటక అక్రమ మద్యం, నాటుసారా అమ్ముతున్న ఆయా గ్రామాల వైపు సదరు అధికారులు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తుంది. ముఖ్యంగా మొలగవెల్లి, పెద్దహోతూరు, హుళేబీడులో నాటుసారా, కర్ణాటక మద్యం విచ్చలవిడిగా లభ్యమవుతుంది. ఇందుకు కేరాఫ్‌గా హోళగుంద మండలానికి చెందిన అధికార పార్టీకి చెందిన వ్యక్తి సప్లయ్ చేయడంతో మరియు సెబ్ వెహికల్ కూడా ఆయన వాహనమే కాబట్టి సెబ్ అధికారులు ఆయన వైపు కన్నెత్తి చూడకపోవడం ఇందుకు నిదర్శనం. ఇక్కడ ఎవరైన ఫిర్యాదు చేస్తే వారి పై దాడికి కూడా వెనుకాడటంలేదు. ఎవరైనా నాపై ఫిర్యాదు చేసిన నన్ను ఎవరు ఏమి చేసుకోలేరంటూ సెబ్ స్టేషన్ ముందే సవాల్ విసరడం ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఎవరైన జిల్లా అధికారులు తనిఖీలకు వస్తే సంబంధిత స్టేషన్ నందు డ్రైవర్‌గా పనిచేస్తున్న ఓ ప్రైవేట్ వ్యక్తి, ఓ కానిస్టేబుల్ లిక్కర్ అమ్మే వ్యక్తులకు ముందుగానే సమాచారం అందించి కేసును తప్పుదోవ పట్టిస్తున్నట్లు నియోజకవర్గ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, సెబ్ అధికారులు నియోజకవర్గంలో జరుగుతున్న కర్ణాటక మద్యం, నాటుసారాను అరికట్టాలని కోరుతున్నారు.